ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 18-10-2025 సంపుటి : 1 సంచిక :122 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## అందుకే భారత్ మానుంచి చమురు కొంటోంది

రష్యా నుంచి డిస్కౌంట్‌లో వస్తున్న చమురు కొనుగోలును భారత్ నిలిపివేస్తుందంటూ, దీనిపై ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన కామెంట్లను ఇప్పటికే భారత్ ఖండించింది.



రష్యా నుంచి డిస్కౌంట్‌లో వస్తున్న చమురు కొనుగోలును భారత్ నిలిపివేస్తుందంటూ, దీనిపై ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారంటూ అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## ఉద్యోగాలకు ఏఐ ముప్పు కాదు.. ఏఐ వాడే మీ సహోద్యోగే అసలు ముప్పు!

ఏఐతో ఉద్యోగాలకు ముప్పు లేదన్న డెలాయిట్ గ్లోబల్ ఏఐ లీడర్ నితిన్ మిట్టల్



భారత్ సొంత ఏఐ మోడల్స్ అభివృద్ధి చేయాలని సూచనఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మన ఉద్యోగాలను లాక్కుంటుందని ఆందోళన చెందడం కంటే, దానిని వేగంగా నేర్చుకుంటూ ముందుకు వెళ్తున్న మిగతా 2లో

## నకిలీ మద్యం దోపిడీకి క్యూ ఆర్ కోడ్ అడ్డమే కాదు



- బెల్ట్ షాపులు, పర్మిట్ రూమ్‌లలోనే 'నకిలీ' అమ్మకాలు
- లూజ్ లిక్కర్ అమ్మే చోట 'క్యూఆర్ కోడ్ స్కాన్'తో పనేంటి?
- వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్ నిలదీత

నకిలీ లిక్కర్ దందాకు సంబంధించి కూటమి ప్రభుత్వంపై మద్యం ప్రియుల్లో తీవ్రమైన వ్యతిరేకత రావడంతో కంటి తుడుపు చర్యగా బాటిళ్లపై క్యూ ఆర్ కోడ్ స్కాన్ విధానాన్ని తిరిగి పెడుతోందని, తద్వారా ఇన్నాళ్లు నకిలీ లిక్కర్ అమ్మకాలు జరిపామని ప్రభుత్వం అంగీకరించినట్లే అని వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్ మండిపడ్డారు.

నకిలీ లిక్కర్ దందాకు సంబంధించి కూటమి ప్రభుత్వంపై మద్యం ప్రియుల్లో మిగతా 2లో

## పీ4లో భాగస్వాములవ్వండి.. పేదరికాన్ని నిర్మూలించండి

పేదరిక నిర్మూలన అంటే కేవలం ఆర్థిక సాయం చేయడం కాదని... వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం, ఎదగడానికి అవకాశాలను కల్పించడమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సంధ్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు.

పేదరిక నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం తొలిరోజు నుంచి పనిచేస్తోందన్నారు.

అనేక సంక్షేమ పథకాలు ఇస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన పీ4 కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

పేదరిక నిర్మూలన అంటే కేవలం ఆర్థిక సాయం చేయడం కాదు... వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం, ఎదగడానికి అవకాశాలను కల్పించడం, అందరితో సమానంగా ముందుకు నడిపించడం.

లక్ష్యాన్ని చేరుకునేందుకు కూటమి ప్రభుత్వం మొదటి రోజు నుంచి పనిచేస్తోంది.

16 నెలల్లో 1 లక్ష కోట్ల రూపాయలకు మించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం.

దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా నెలనెలా రూ.2,758 కోట్లతో 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' అందిస్తున్నాం.

- పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన పీ4 కార్యక్రమం
- పేదరిక నిర్మూలన అంటే కేవలం ఆర్థిక సాయం చేయడం కాదు
- స్వర్ణాంధ్ర విజన్ 2047 లోని ప్రధాన లక్ష్యం పేదరిక నిర్మూలన.
- 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.246 కోట్లు.
- ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమం కింద రూ.435 కోట్లు .

సంక్షేమ పథకాలు ఇస్తూనే పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంచుకున్న మార్గమే 'పి-4 జీరో పావర్టీ' కార్యక్రమం. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం సందర్భంగా ఈ లక్ష్యానికి మనందరం పునరంకితమవుదాం అని పిలుపునిస్తూ.... పీ-4 కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను' అంటూ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు.



పేదరిక నిర్మూలన అంటే కేవలం ఆర్థిక సాయం చేయడం కాదని... వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం, ఎదగడానికి అవకాశాలను కల్పించడమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సంధ్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. మిగతా 2లో

## మల్లన్న సాక్షిగా నీచ రాజకీయాలు చేశారు

మోడీ దీపావళి టపాకాయ తుస్సుమంది
ప్రధాని మోదీపై ఎక్స్‌లో వైఎస్ షర్మిల విమర్శలు
కర్నూలులో మోడీ దీపావళి టపాసు తుస్సుమందన్న షర్మిల
ఏపీకి వచ్చి బీహార్ ఎన్నికల కోసం కాషాయ వేషమంటూ ఎద్దేవా



ప్రధాని మోడీపై ఎక్స్ వేదికగా వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్నూలు వేదికగా మోడీ దీపావళి టపాకాయ తుస్సుమంది అంటూ విమర్శలు గుప్పించారు.వచ్చిందేమో ఏపీకి కానీ బీహార్ ఎన్నికల కోసం కాషాయ వేషం వేశారంటూ షర్మిల ఎద్దేవా చేశారు. శ్రీశైలం మల్లన్న సాక్షిగా నీచ రాజకీయాలకు మోడీ తెరలేపి మరోసారి రాష్ట్ర ప్రజలను ఘరానా మోసం చేశారని మండిపడ్డారు. మెడీకి చిత్తశుద్ధి ఉంటే శ్రీశైలం మల్లన్న ఆలయ అభివృద్ధికి ఒక్క రూపాయి అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు. రూ.1657 కోట్లతో పెండింగ్ మాస్టర్ ప్లాన్ మిగతా 2లో

## జగన్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు విధ్వంసం



- వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై తెలుగుదేశం పార్టీ తిరుపూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- జగన్ హయాంలో పోలవరం ప్రాజెక్టు విధ్వంసం అయిందని విమర్శించారు.

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై తెలుగుదేశం పార్టీ తిరుపూరు మిగతా 2లో

## మద్యం బాటిళ్లపై క్యూఆర్ కోడ్ మేమే తెచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారు

క్యూఆర్ కోడ్ ఒక డ్రామా అన్న పేర్ని నాని

టీడీపీ మద్యం దందాలు బయటపడటంతోనే క్యూఆర్ కోడ్ డ్రామా అని విమర్శ

17 నెలలుగా టీడీపీ నేతలే నకిలీ మద్యం సరఫరా చేశారని ఆరోపణ




ఆంధ్రప్రదేశ్‌లో మద్యం అమ్మకాలపై ప్రభుత్వం ప్రవేశపెడుతున్న క్యూఆర్ కోడ్ విధానం ఒక పెద్ద డ్రామా అని, రాష్ట్రవ్యాప్తంగా వెలుగుచూసిన మిగతా 2లో

## ఏపీ నంబర్ వన్ కావాలంటే.. ప్రభుత్వం కొనసాగడం అవసరం

స్థిరమైన అభివృద్ధికి సుస్థిర ప్రభుత్వం ముఖ్యం

కోరినవన్నీ ఇస్తున్నారు

మనం అడిగిన కోరికలన్నీ తీరుస్తున్నారు' అని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి లోకేశ్ కొనియాడారు.

రాష్ట్రంలో ఉన్నది డబుల్ ఇంజన్ సర్కార్ కాదు.. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు అని పునరుద్ఘాటించారు



'ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడి ప్రజలన్నా ప్రధాని మోదీకి అపారమైన ప్రేమ. మిగతా 2లో

## 'బీసీల నోటికాడి బుక్క లాక్కుంటున్న బీజేపీ'



- బీసీల నోటికాడి బుక్కను కేంద్ర బీజేపీ ప్రభుత్వం లాక్కుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు.
- రాష్ట్రంలో ఉన్న 8 మంది ఎంపీలు బీసీ బిల్లుపై కేంద్రాన్ని ఎందుకు ఒప్పించడం లేదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు

బీసీల నోటికాడి బుక్కను కేంద్ర బీజేపీ ప్రభుత్వం లాక్కుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. మిగతా 2లో

## సామాన్యుడికి లాభం చేకూర్చని పరిశోధన నిష్ఫలం

తెలంగాణ రాష్ట్రంలోని సుల్తాన్‌పూర్ మెడికల్ డివైసెస్ పార్క్‌లో హ్యూవెల్ సంస్థ ఏర్పాటు చేసిన నూతన కెమిస్ట్రీ ల్యాబ్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో శాంత బయోటెక్ ఎండీ వరప్రసాద్ రెడ్డి, హ్యూవెల్ కంపెనీ ఎండీ, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ మెడికల్ డివైసెస్ పార్క్ ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశాన్ని వివరించారు

"మన దేశంలో 70 నుంచి 80 శాతం మనం వాడే మెడికల్ పరికరాలన్నీ కూడా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.

మన దేశంలో ఉత్పత్తి అయితే ధర కూడా తగ్గి, సామాన్యుడికి ఇవన్నీ అందుబాటులోకి వస్తాయన్న ఉద్దేశంతోనే దీనిని ఏర్పాటు చేశామని కేటీఆర్ తెలిపారు.

పార్క్ ఏర్పాటుకు ముందు సుల్తాన్‌పూర్ ఏరియాలో స్టోన్ క్రషర్లు, మెటల్ క్రషర్లు, కొంత ఖాళీ జాగా తప్ప ఏమీ లేదని గుర్తు చేశారు.

ఇప్పుడు ఇక్కడికి వస్తే వేల మంది పని చేస్తుండటం, అనేక పరిశ్రమలు రావడం చూసి చాలా సంతోషం అనిపించిందని అన్నారు.

- కోవిడ్ సమయంలో హ్యూవెల్ కృషికి కేటీఆర్ ప్రశంస
- అట్లా ఎందుకు ఉండాలి?
- మన దేశంలో ఎందుకు ఈ ఉత్పత్తులు కాకూడదు?'



పార్క్ ఏర్పాటుకు ముందు సుల్తాన్‌పూర్ ఏరియాలో స్టోన్ క్రషర్లు, మెటల్ క్రషర్లు, కొంత ఖాళీ జాగా తప్ప ఏమీ లేదని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఇక్కడికి వస్తే వేల మంది పని చేస్తుండటం, అనేక పరిశ్రమలు రావడం చూసి చాలా సంతోషం అనిపించిందని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని సుల్తాన్‌పూర్ మెడికల్ డివైసెస్ పార్క్‌లో హ్యూవెల్ సంస్థ ఏర్పాటు చేసిన మిగతా 2లో

## యువతకు క్రీడా రంగంలో అద్భుతమైన అవకాశాలు కల్పిస్తున్నాం



- దేశంలోని ప్రతి ఒక్క పౌరుడి జీవితంలో క్రీడలను ఒక జీవనశైలిగా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు
- ప్రధాని మోడీ మార్గదర్శకత్వంలో క్రీడా రంగంలో యువతకు అద్భుతమైన అవకాశాలు సృష్టించే దిశ చర్యలు చేపడుతోందన్నారు.

దేశంలోని ప్రతి ఒక్క పౌరుడి జీవితంలో క్రీడలను ఒక జీవనశైలిగా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మిగతా 2లో

# అందుకే భారత్ మానుంచి చమురు కొంటోంది



డొనాల్డ్ ట్రంప్ చేసిన కామెంట్లను ఇప్పటికే భారత్ ఖండించింది.దీనిపై రష్యా కూడా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది."రష్యా చమురు భారత ఆర్థిక వ్యవస్థకు కీలకం. మేము భారత ప్రభుత్వ విధానాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగుతున్నాము. అది భారత ప్రజల, ఆ దేశ ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలను ప్రతిబింబిస్తుంది. ఆ లక్ష్యాలు రష్యా-భారత్ సంబంధాలకు విరుద్ధంగా ఉండవు. చమురు, గ్యాస్ అంశాలపై భారత్‌తో సహకారం కొనసాగిస్తాము" అని రష్యా పేర్కొంది. భారత్-అమెరికా సంబంధాలలో తాము జోక్యం చేసుకోబోమని రష్యా చెప్పింది. అయితే, భారత్-రష్యా మధ్య దీర్ఘకాల బంధాన్ని గుర్తుచేసింది. "మేము ద్వైపాక్షిక సంబంధాలను గౌరవిస్తాము. భారత్‌కు రష్యాతో ద్వైపాక్షిక సంబంధం ఉంది" అని పేర్కొంది.యుక్రెయిన్‌లో 2022 ఫిబ్రవరిలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి భారత్‌పై అమెరికా ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు చేస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపాలని అంటోంది.కాగా, ట్రంప్ చేసిన కామెంట్లపై భారత్ స్పందిస్తూ.. ట్రంప్, మోదీ మధ్య ఫోన్ సంభాషణ జరగలేదని స్పష్టం చేసింది. విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ దీనిపై మాట్లాడుతూ.. దేశంలోని వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని దేశ చమురు దిగుమతులు చేసుకుంటున్నట్లు చెప్పారు.

# ఉద్యోగాలకు ఏఐ ముప్పు కాదు..
# ఏఐ వాడే మీ సహోద్యోగే అసలు ముప్పు!

మన సహోద్యోగుల గురించి ఆందోళన చెందడం మంచిదని డెలాయిట్ గ్లోబల్ ఏఐ లీడర్ నితిన్ మిట్టల్ కీలక వ్యాఖ్యలు చేశారు. అసలైన పోటీ టెక్నాలజీతో కాదని, ఆ టెక్నాలజీని అందిపుచ్చుకున్న తోటి ఉద్యోగులతోనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ 2025లో పాల్గొన్న ఆయన, "ఏఐ మన ఉద్యోగాలను తీసేస్తుందా?" అనే ప్రశ్నకు సమాధానమిచ్చారు. "సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, కస్టమర్ సపోర్ట్, కాల్ సెంటర్లు, కోడింగ్ వంటి కొన్ని ఉద్యోగాలపై ఏఐ ప్రభావం తప్పకుండా ఉంటుంది. అయితే ఇప్పటివరకు ఏఐ వల్ల నేరుగా ఒక్క ఉద్యోగం కూడా పోలేదు. ఏఐతో ఎలా పనిచేయాలో తెలుసుకున్న మరో వ్యక్తి వల్లే ఉద్యోగాలు పోతున్నాయి" అని ఆయన వివరించారు.

# నకిలీ మద్యం దోపిడీకి క్యూ ఆర్ కోడ్ అడ్డమే కాదు

తీవ్రమైన వ్యతిరేకత రావడంతో కంటి తుడుపు చర్యగా బాటిళ్లపై క్యూ ఆర్ కోడ్ స్కాన్ విధానాన్ని తిరిగి పెడుతోందని, తద్వారా ఇన్నాళ్లూ నకిలీ లిక్కర్ అమ్మకాలు జరిపామని ప్రభుత్వం అంగీకరించినట్లే అని వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్ మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు.నకిలీ లిక్కర్ అమ్మకాలు ఎక్కువగా జరిగేది బెల్ట్ షాపులు, పర్మిట్ రూమ్‌లలోనే కాబట్టి, నకిలీ మద్యం దోపిడీకి 'క్యూ ఆర్ కోడ్ స్కాన్' అడ్డమే కాదన్నారు. లూజ్ లిక్కర్ అమ్మకాలు జరిగే చోట క్యూ ఆర్ కోడ్ స్కాన్‌తో పనేంటని ప్రశ్నించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ములకలచెరువు, ఇబ్రహీంపట్నం, అనకాపల్లి, తదితర ప్రాంతాల్లో నకిలీ లిక్కర్ దందా బయట పడినప్పుడే చుట్టుపక్కల మద్యం షాపులు, బెల్ట్ షాపులు, పర్మిట్ రూమ్‌లలో తనిఖీలు చేయడంతో పాటు లక్షల్లో శాంపిల్స్ తీసుకుని నాణ్యతా ప్రమాణాలను పరిశీలించేవారని చెప్పారు. కానీ అలాంటి కార్యక్రమాలేవీ జరగక పోవడం చూస్తుంటే ఈ దందా వెనుక కూటమి పెద్దల ప్రమేయం ఉందనే అనుమానాలు బలపడుతున్నాయని చెప్పారు. 'కూటమి ప్రభుత్వం వచ్చాక నకిలీ మద్యం కారణంగా రాష్ట్రంలో లక్షలాది మంది ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయి. ఐదేళ్లలో రూ.40 వేల కోట్ల భారీ దోపిడీకి ప్రభుత్వ పెద్దలు స్కెచ్ వేశారు. ములకలచెరువులో భారీగా నకిలీ మద్యం తయారీ యూనిట్ గుట్టురట్టయినా, దాని వెనుక టీడీపీ నాయకుల పాత్ర ఉందని తెలిసినా ఎవరిపైనా చర్యలు తీసుకోలేదు. మద్యం అమ్మకాల్లో 70 శాతం చీప్ లిక్కరే. అందువల్ల చీప్ లిక్కర్ ప్లేసులో అక్రమంగా తయారు చేసిన నకిలీ మద్యాన్ని ప్రవేశపెట్టి కూటమి పెద్దలు భారీ ఆదాయ వనరుగా మార్చుకున్నారు.నకిలీ మద్యంపై వైఎస్సార్‌సీపీ ఉద్యమం చేయడంతో మద్యం బాటిళ్లపై క్యూ ఆర్ కోడ్ స్కాన్ పేరుతో హడావుడి చేస్తోంది. అయితే మద్యం తాగే వారిలో చాలా మంది రోజువారీ కూలీలు. నిరక్షరాస్యులు. వారి దగ్గర స్మార్ట్ ఫోన్లు ఉండవు. అలాంటప్పుడు ఏది నకిలీ.. ఏది ఒరిజినల్ సరుకు అనేది ఎలా తెలుస్తుంది? షాపులన్నీ టీడీపీ నేతలవే అయినప్పుడు వారెందుకు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి నకిలీ మద్యం బాటిళ్లను పట్టిస్తారు? దీనికి చంద్రబాబు సమాధానం చెప్పాలి' అని పోతిన మహేష్ నిలదీశారు.

# జగన్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు విధ్వంసం

ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో పోలవరం ప్రాజెక్టు విధ్వంసం అయిందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు ప్రాణం పోశారని ఉద్ఘాటించారు. తిరువూర్‌లో మీడియాతో మాట్లాడారు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు.పోలవరం నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం దీపావళి శుభవార్త చెప్పిందని పేర్కొన్నారు. నిర్వాసితుల కోసం కూటమి ప్రభుత్వం తాజాగా రూ. 1,100 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ఇదే ఏడాది జనవరిలో మరో రూ. 1000 కోట్లు విడుదల చేసిందని గుర్తుచేశారు. 16 నెలల్లోనే నిర్వాసితులకు రూ. 2,100 కోట్లు తమ ప్రభుత్వంలో విడుదల చేశామని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏపీలోని సాగునీటి ప్రాజెక్టులను విధ్వంసం చేశారని ధ్వజమెత్తారు కొలికపూడి శ్రీనివాసరావు.రివర్స్ టెండరింగ్ పేరుతో మొత్తం పోలవరం ప్రాజెక్టుని వరదల్లో ముంచేశారని విమర్శించారు. పోలవరం నిర్వాసితులకు గత వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఎందుకు కేటాయించలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్ అసమర్థత కారణంగానే డయాఫ్రం వాల్ దెబ్బతిందని ఐఐటీ హైదరాబాద్ నిపుణులు వెల్లడించారని గుర్తుచేశారు.

# 'బీసీల నోటికాడి బుక్క లాక్కుంటున్న బీజేపీ'

రాష్ట్రంలో ఉన్న 8 మంది ఎంపీలు బీసీ బిల్లుపై కేంద్రాన్ని ఎందుకు ఒప్పించడం లేదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో బీసీ సంఘాల నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాట కోసం బీసీలకు 42 శాతం విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ కల్పించడానికి ప్రభుత్వం కృషి చేసిందని, అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపిందని గుర్తు చేశారు.ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు వెళ్తున్న క్రమంలో హైకోర్టు స్టే ఇవ్వడం జరిగిందని, నిపుణులను సంప్రదించి కోర్టులో న్యాయపరంగా కొట్లాడుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో 50 శాతం క్యాప్ ఎక్కడ లేదని, జీవో 9 పై కోర్టులో సవాలు చేశారు కానీ చట్టాన్ని కాదని స్పష్టం చేశారు. ప్రజలను మేల్కొల్పే విధంగా బీసీ సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్ కు కాంగ్రెస్ పార్టీ పూర్తి సంఘీభావం తెలుపుతుందని, 18న నిర్వహించే రాష్ట్రవ్యాప్త బంద్ కు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# యువతకు క్రీడా రంగంలో
# అద్భుతమైన అవకాశాలు కల్పిస్తున్నాం

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.ప్రధాని మోడీ మార్గదర్శకత్వంలో క్రీడా రంగంలో యువతకు అద్భుతమైన అవకాశాలు సృష్టించే దిశ చర్యలు చేపడుతోందన్నారు. గురువారం జమ్మూ కాశ్మీర్‌లో ఆలిండియా పోలీస్ జూడో క్లస్టర్ ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయి వసతులతో జమ్మూ, కాశ్మీర్‌లో ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో జాతీయ క్రీడలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.దేశవ్యాప్తంగా క్రీడా సంస్కృతిని ప్రతి స్థాయిలో విస్తరించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోంది. పోలీసు, పారామిలిటరీ సిబ్బందిలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా మూవ్‌మెంట్ వంటి జాతీయ కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. గొప్ప సాంస్కృతిక వారసత్వం, ఐక్యతా భావంతో నిండిన అందమైన నగరం శ్రీనగర్ ఈ క్రీడా సమావేశానికి అద్భుతమైన వేదికగా నిలవడం ఆనందంగా ఉంది. క్రీడలు మానవ సంబంధాలను నిర్మించడంతో పాటు స్నేహాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయడానికి ఈ జూడో పోటీలే నిదర్శనమన్నారు.

# సామాన్యులకు ఉపయోగపడేలా
# పోస్టల్, బీఎస్ఎన్ఎల్ సంస్థల పురోగతి

భారతదేశంలో ప్రతి మారుమూల గ్రామానికి భారత్ నెట్ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఒక ప్రాంతంలో పరిశ్రమలు రావడానికి కావలిసిన ఎకో సిస్టమ్స్ అభివృద్ధి చేయడానికి అనేక రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒకసారి ఎకో సిస్టమ్ ఏర్పాటు అయిన తర్వాత రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. ఇవాళ(శుక్రవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడారు పెమ్మసాని చంద్రశేఖర్.ప్రస్తుతం గూగుల్ డాటా సెంటర్ ఏర్పాటైన తర్వాత చాలా సంస్థలు ఆ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నాయని వివరించారు. బెంగళూర్ లాంటి ప్రాంతాల్లో ఒక ఎకో సిస్టం ఏర్పాటైందని.. ఆ ప్రాంతంతో విశాఖపట్నానికి పోలిక అవసరం లేదని స్పష్టం చేశారు. పోస్టల్, బీఎస్ఎన్ఎల్, తదితర సంస్థలను కామన్ మ్యాన్‌కు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు పెమ్మసాని చంద్రశేఖర్.

# పీ4లో భాగస్వాములవ్వండి.. పేదరికాన్ని నిర్మూలించండి

పేదరిక నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం తొలిరోజు నుంచి పనిచేస్తోందన్నారు. అనేక సంక్షేమ పథకాలు ఇస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అలాగే పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన పీ4 కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం. పేదరిక నిర్మూలన అంటే కేవలం ఆర్థిక సాయం చేయడం కాదు... వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం, ఎదగడానికి అవకాశాలను కల్పించడం, అందరితో సమానంగా ముందుకు నడిపించడం. స్వర్ణాంధ్ర విజన్ 2047 లోని ప్రధాన లక్ష్యం పేదరిక నిర్మూలన. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు కూటమి ప్రభుత్వం మొదటి రోజు నుంచి పనిచేస్తోంది. 16 నెలల్లో 1 లక్ష కోట్ల రూపాయలకు మించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా నెలనెలా రూ.2,758 కోట్లతో 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' అందిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 207 'అన్న క్యాంటీన్లు' పునఃప్రారంభించి 5 రూపాయలకే పేదల ఆకలి తీరుస్తున్నాం. 'దీపం 2.0' పథకంతో పేదింటి మహిళలకు ఏడాదికి 3 ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. పేదింటి పిల్లలు చదువుకుని వృద్ధిలోకి రావాలన్న లక్ష్యంతో ఇంట్లో ఎంత మంది చదువుతుంటే అంతమందికి 'తల్లికి వందనం' కింద ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నాం. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడతగా రూ.7,000లు జమ చేశాం. 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.246 కోట్లు, ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమం కింద రూ.435 కోట్లు ఇచ్చాం. ఇలా సంక్షేమ పథకాలు ఇస్తూనే పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంచుకున్న మార్గమే 'పి-4 జీరో పావర్టీ' కార్యక్రమం. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం సందర్భంగా ఈ లక్ష్యానికి మనందరం పునరంకితమవుదాం అని పిలుపునిస్తూ.... పీ-4 కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను' అంటూ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు.భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' ప్రచారంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లోని విజేతలు శుక్రవారం ముఖ్యమంత్రిని రాష్ట్ర సచివాలయంలో కలిశారు. 13 ఉమ్మడి జిల్లాలకు చెందిన 17 మంది విద్యార్థినీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. విజేతలకు సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకున్నారా..? అని వారిని సీఎం అడిగారు. నిత్యావసరాల్లోని చాలా వస్తువులు సున్నా శాతం, 5 శాతం స్లాబ్ పరిధిలోకి వస్తున్నాయని.. దీని వల్ల చాలా వరకు ధరలు తగ్గుతాయని విద్యార్థులు చెప్పారు. నాటిన కొంత కాలానికి చెట్టు ఫలాలు ఇస్తున్నట్టు... సంస్కరణలను ఇప్పుడు అమలు చేస్తే కొన్ని రోజుల తర్వాత ఆ ఫలితాలు ప్రజలకు అందుతాయని సీఎం వివరించారు. జీఎస్టీ వంటి సంస్కరణలను అర్థం చేసుకుని వాటిపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లు, పెయింటింగ్, ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం... వాటిల్లో విజేతలుగా నిలవడం అభినందించదగ్గ విషయమని ముఖ్యమంత్రి అన్నారు. జీఎస్టీ అంశాలపై విద్యార్థుల అవగాహన ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం నగరం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రఖ్యాత 'వాల్ స్ట్రీట్ జర్నల్' పత్రికలో విశాఖ నగరం పేరును ప్రస్తావించడంపై ఆయన తన సంతోషాన్ని పంచుకున్నారు. టెక్నాలజీ పెట్టుబడులకు విశాఖ గ్లోబల్ హబ్‌గా మారుతోందని చెప్పడానికి ఇదే నిదర్శనమని తెలిపారు. వివరాల్లోకి వెళితే, టెక్ దిగ్గజం గూగుల్ సుమారు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో విశాఖపట్నంలో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) డేటా హబ్‌ను ఏర్పాటు చేయనున్న విషయం తెలిసిందే. ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ వాల్ స్ట్రీట్ జర్నల్ ప్రచురించిన కథనంలో విశాఖ పేరు ప్రస్తావించింది. ఈ విషయాన్ని ఉటంకిస్తూ చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా స్పందించారు."అంతర్జాతీయ ప్రచురణ సంస్థ అయిన వాల్ స్ట్రీట్ జర్నల్‌లో విశాఖపట్నం పేరు, గూగుల్ డేటా హబ్ వివరాలు చూడటం చాలా ఆనందంగా ఉంది. టెక్నాలజీ పెట్టుబడుల విషయంలో విశాఖ నగరం ప్రపంచ పటంలో తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకుంటోంది. ఇంతకంటే సంతోషం ఏముంటుంది!" అని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు.ఇప్పుడు తెరపైకి వచ్చింది.సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, స్థానిక ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) న్యాయం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ పరంగానే 42% రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని మెజార్టీ మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సూచించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అంటే, న్యాయపరమైన చిక్కులను అధిగమించేందుకు, టికెట్ల కేటాయింపులో పార్టీ తరపున ఈ రిజర్వేషన్లను పాటించడం ద్వారా బీసీలకు అండగా నిలవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదన రాష్ట్రంలోని బీసీ వర్గాలకు సామాజిక న్యాయం కల్పించాలనే ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా కనిపిస్తోంది.మంత్రుల సూచనల మేరకు, ఈ కీలక రాజకీయ ప్రతిపాదనపై ఈ నెల 19న జరిగే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. పార్టీపరంగా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన విధివిధానాలు, ఎన్నికల వ్యూహాలపై ఈ సమావేశంలో లోతుగా చర్చ జరగనుంది. రాజకీయంగా ఈ నిర్ణయం పట్ల సానుకూలత వ్యక్తమైతే, తదుపరి అడుగులకు మార్గం సుగమం అవుతుంది. పీఏసీ సమావేశంలో గ్రీన్ సిగ్నల్ లభించిన వెంటనే, ఈ నెల 23న రాష్ట్ర క్యాబినెట్ మరోసారి సమావేశం కానుంది. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్ల అమలు నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ ప్రకటనతో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల ప్రక్రియ వేగవంతమై, బీసీల రాజకీయ భాగస్వామ్యంపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ మొత్తం పరిణామం బీసీల సంక్షేమం పట్ల కాంగ్రెస్ పార్టీ నిబద్ధతను తెలియజేసే చర్యగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలున్నవారు అనర్హులన్న నిబంధనను ఎత్తివేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్రంలో జనాభా నియంత్రణ కట్టుదిట్టంగా అమలవుతున్న తరుణంలో ఈ గరిష్ట నిబంధనను అమలు చేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. సీఎం, మంత్రులు జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు ఈ నిబంధనను తొలగించాలన్న డిమాండ్లు రావడంతో అందుకనుగుణంగా కేబినెట్ సూచనప్రాయంగా అంగీకరించింది.ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సడలింపుతోనే స్థానిక ఎన్నికలను నిర్వహించనున్నారు.

# సామాన్యుడికి లాభం చేకూర్చని పరిశోధన నిష్ఫలం

నూతన కెమిస్ట్రీ ల్యాబ్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో శాంత బయోటెక్ ఎండీ వరప్రసాద్ రెడ్డి, హ్యూవెల్ కంపెనీ ఎండీ, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ గారు మాట్లాడుతూ.. తెలంగాణ మెడికల్ డివైసెస్ పార్క్ ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశాన్ని వివరించారు. "మన దేశంలో 70 నుంచి 80 శాతం మనం వాడే మెడికల్ పరికరాలన్నీ కూడా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. అట్లా ఎందుకు ఉండాలి? మన దేశంలో ఎందుకు ఈ ఉత్పత్తులు కాకూడదు?" అనే ఆలోచనతో కేసీఆర్ ప్రభుత్వంలో ఈ మెడికల్ డివైసెస్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగింది. మన దేశంలో ఉత్పత్తి అయితే ధర కూడా తగ్గి, సామాన్యుడికి ఇవన్నీ అందు బాటులోకి వస్తాయన్న ఉద్దేశంతోనే దీనిని ఏర్పాటు చేశామని కేటీఆర్ తెలిపారు.పార్క్ ఏర్పాటుకు ముందు సుల్తాన్‌పూర్ ఏరియాలో స్టోన్ క్రషర్లు, మెటల్ క్రషర్లు, కొంత ఖాళీ జాగా తప్ప ఏమీ లేదని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఇక్కడికి వస్తే వేల మంది పని చేస్తుండటం, అనేక పరిశ్రమలు రావడం చూసి చాలా సంతోషం అనిపించిందని అన్నారు. ఇక్కడ జరిగిన పరిశోధనలు, ప్రవేశపెట్టిన ఉత్పత్తులు చూస్తే తనకు విశ్వాసం కలిగిందని తెలిపారు.టెస్ట్‌లకు, కోవిడ్ కిట్స్‌కు విపరీతమైన గిరాకీ, డిమాండ్ ఉండేదని, ఆ రోజుల్లో టెస్ట్ కిట్ కావాలంటే చాలా పెద్ద ఎత్తున ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ, హ్యూవెల్ సంస్థకు చెందిన శిశిర్ గారు, రచన గారు, వారి బృందం మొత్తం కలిసి అప్పట్లో రూ. 6,000 ఖర్చయ్యే ఒక టెస్ట్ ధరను కేవలం రూ.12కు తగ్గించామని చెప్పడం అద్భుతమని కొనియాడారు. పోర్టబుల్ ఆర్టీపీసీఆర్ కిట్ వంటి ఉత్పత్తుల ద్వారా ధరలు తగ్గించి సామాన్యుడికి మేలు చేసే పరిశోధనలు, కార్యక్రమాలు చేస్తున్నందుకు కేటీఆర్ హ్యూవెల్ బృందాన్ని అభినందించారు.

సామాన్య ప్రజల కోసం టెక్నాలజీ ఉండాలి

"సామాన్యుడికి ఫలాలు అందించని పరిశోధన నిష్ఫలం, దాని వల్ల వ్యర్థం," అని కేసీఆర్ తమకు ఎప్పుడూ చెప్తుంటారని కేటీఆర్ తెలిపారు. సాంకేతికత (టెక్నాలజీ) ఉన్నా దాని వల్ల సామాన్యుడికి లాభం జరగకపోతే అది వేస్ట్ అని కేసీఆర్ సందేశాన్ని ఆయన పునరుద్ఘాటించారు. హ్యూవెల్ సంస్థకు ఇది పదవ వార్షికోత్సవం సందర్భంగా కేటీఆర్ బృందాన్ని అభినందించారు."మీరు మేము కలిసి హైదరాబాద్‌ని, తెలంగాణాని, భారతదేశాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లాలని మనసారా కోరుకుంటున్నాను," అని కేటీఆర్ ఆకాంక్షించారు. "మరో రెండేళ్లలో మేము అధికారంలోకి వస్తాం. వచ్చిన తర్వాత ఇంకా బాగా చేస్తాం," అని ఆయన అన్నారు.'లక్షల మంది రైతన్నలు, నిరుద్యోగులు సునీత గెలవాలని కోరుకుంటున్నారు. తమ ఇళ్లు కూలగొట్టడం లాంటి అరాచకాలను చూసిన తర్వాత, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలని, ఆ అరాచకాలకు అడ్డుకట్ట పడాలని నగర పేదలు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక ఇల్లు కూడా హైదరాబాద్‌లో కట్టలేదు.. కానీ నగరంలో కేసీఆర్ కట్టిన లక్ష ఇళ్లు, ఇచ్చిన ఇళ్ల పట్టాలు, ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నీ హైదరాబాద్ ప్రజులుకు గుర్తున్నాయి. బీసీ డిక్లరేషన్, రిజర్వేషన్లు అన్ని విషయాల్లో మోసపోయామని రాష్ట్ర వ్యాప్తంగా బీసీలు గుర్తించారు. కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పడానికి వారితో పాటు మైనారిటీలు కూడా సిద్ధంగా ఉన్నారు. దళితబంధు, అభయహస్తం అమలుకాక దళితులు కూడా ఆగ్రహంతో ఉన్నారు. జూబ్లీహిల్స్‌లో ప్రతిఒక్కరికి, నియోజకవర్గానికి విశేషమైన సేవలు అందించిన నాయకుడు గోపీనాథ్. ఆయన అకాల మరణంతో బాధపడుతున్న కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో కేసీఆర్ ఆయన సతీమణి సునీతకు టికెట్ కేటాయించారు. రెండు సంవత్సరాల ఈ విఫల కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రతిఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలి..' అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కాగా సునీత గోపీనాథ్ బుధవారం రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. కేటీఆర్‌తో పాటు పలువురు పార్టీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మద్యం బాటిళ్లపై క్యూఆర్ కోడ్ మేమే తెచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారు

కల్తీ మద్యం దందాను కప్పిపుచ్చుకునేందుకే ఈ నాటకాలకు తెరలేపారని మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని విమర్శించారు. మద్యం బాటిళ్లపై క్యూఆర్ కోడ్ విధానాన్ని తామే కనిపెట్టినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, జగన్ ప్రభుత్వ హయాంలోనే ఫ్యాక్టరీ నుంచి వచ్చే ప్రతి మద్యం బాటిల్‌కు క్యూఆర్ కోడ్ ఉండేదని గుర్తుచేశారు. "మీరు అధికారంలోకి రాగానే ఆ విధానాన్ని ఎందుకు తొలగించారు? ఇప్పుడు మీ మద్యం దందాలు కుళ్లి కంపు కొడుతుంటే, కల్తీ వ్యాపారం చేయిదాటిపోతుంటే మళ్లీ అదేదో ఘనకార్యంలా ఎందుకు తెరపైకి తెస్తున్నారు?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు.గత 17 నెలలుగా రాష్ట్రంలో టీడీపీ నేతలే లిక్కర్ షాపుల నుంచి బెల్ట్ షాపుల వరకు నకిలీ మద్యాన్ని జోరుగా సరఫరా చేశారని పేర్ని నాని సంచలన ఆరోపణలు చేశారు. వాటాల పంపకంలో తేడాలు రావడంతోనే ఈ వ్యవహారం మొత్తం బట్టబయలైందని అన్నారు. కలెక్టర్ల సమావేశంలో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే రాష్ట్రంలో బెల్ట్ షాపులు ఉన్నాయని అంగీకరించారని తెలిపారు.నకిలీ మద్యం కేసులో అరెస్టులు, నిందితుల స్టేట్‌మెంట్లు మొత్తం ఒక మ్యాచ్ ఫిక్సింగ్ అని ఆయన ఆరోపించారు. "ప్రధాన నిందితుడిగా చెబుతున్న జనార్దన్‌ను పెళ్లికి వస్తుంటే రిసీవ్ చేసుకున్నట్లుగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత అతనితో 'వైసీపీ హయాం నుంచే చేస్తున్నా' అని ఓ వీడియో స్టేట్‌మెంట్ ఇప్పించి, కథను మాజీ మంత్రి జోగి రమేశ్ వైపు తిప్పేందుకు సిగ్గులేకుండా ప్రయత్నిస్తున్నారు" అని మండిపడ్డారు. ఈ కేసులో జయచంద్రారెడ్డి, సురేంద్రనాయుడు వంటి వారిని ఎందుకు పట్టుకోలేదని ప్రశ్నించారు. సోషల్ మీడియా పోస్టులు పెడితే రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చే ప్రభుత్వం, ఈ కేసులోని నిందితులకు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఆర్భాటంగా ప్రకటించిన 99 రూపాయలకే మద్యం హామీని ఎందుకు అటకెక్కించారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నకిలీ మద్యం కేసులో జనం నవ్వుతారనే సిగ్గు ప్రభుత్వానికి, ఎల్లో మీడియాకు లేదంటూ ఎద్దేవా చేశారు మాజీ మంత్రి పేర్ని నాని. ప్రభుత్వ పెద్దల ఒత్తిడితోనే పోలీసులు జనార్థన్‌తో వీడియో చేయించారని ఆరోపించారు. ఇదే సమయంలో చంద్రబాబుకు సవాల్ విసిరారు. బార్లలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టే దమ్ముందా? అని ప్రశ్నించారు. బార్లలో విక్రయించే మద్యం ఎక్కడిదో లెక్క తేల్చేందుకు ఎల్లో మీడియా సైతం సిద్ధమా అని సవాల్ చేశారు. ఇక, బార్లలో నెలకు రూ.5 కోట్లు భారీ అవినీతి జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ..'కూటమి నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నకిలీ మద్యాన్ని కవర్ చేయడం తెలియక ఎల్లో మీడియా చచ్చిపోతుంది. ఈనాడులో నకిలీ మద్యం మీద వార్తలే లేవు!. నకిలీ మద్యంపై ఆంధ్రజ్యోతి వార్తలు జుగుప్సాకరంగా ఉన్నాయి. జనం నవ్వుతారనే సిగ్గు ప్రభుత్వానికి, ఎల్లో మీడియాకు లేదు. జనార్ధన్, సురేంద్ర నాయుడు, జయచంద్రారెడ్డికి రెడ్ కార్నర్ నోటీసు ఇవ్వలేదు.

# ఏపీ నంబర్ వన్ కావాలంటే.. ప్రభుత్వం కొనసాగడం అవసరం

16 నెలల్లో నాలుగు సార్లు రాష్ట్రానికి వచ్చారు. మనం అడిగిన కోరికలన్నీ తీరుస్తున్నారు' అని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి లోకేశ్ కొనియాడారు. రాష్ట్రంలో ఉన్నది డబుల్ ఇంజన్ సర్కార్ కాదు.. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు అని పునరుద్ఘాటించారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ సభలో గురువారం ఆయన మాట్లాడారు. అభివృద్ధిలో రాష్ట్రం నంబర్ వన్ కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరమన్నారు. స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే సుస్థిర ప్రభుత్వం కొనసాగడం ముఖ్యమని తెలిపారు. దానివల్లే గుజరాత్ అభివృద్ధి చెందిందన్నారు. మోదీజీ వరుసగా 3సార్లు ప్రధాని కావడం వల్లే ప్రపంచంలో 10 నుంచి 4వ అతి పెద్ద ఎకానమీగా భారత్ అభివృద్ధి చెందిందని చెప్పారు. సభలో ఏమన్నారో ఆయన మాటల్లోనే..సంక్షేమం- అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండిలాంటివి. కూటమి ప్రభుత్వాన్ని కొనసాగిస్తే ఏపీ అన్ని రంగాల్లో నంబర్ వన్ కావడం గ్యారెంటీ. పవర్ ఫుల్ పీపుల్ మేక్స్ పేస్లేస్ పవర్‌ఫుల్. పౌరుషాల గడ్డ ఉమ్మడి కర్నూలు జిల్లా. బ్రిటిష్ వాళ్లను గడగడ లాడించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డివంటివారు జన్మించిన గొప్ప నేల ఈ జిల్లా. కర్నూలు జిల్లా ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు. జీఎస్టీ తగ్గించాలని నిర్ణయం తీసుకున్నప్పుడు అధికారులు ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వస్తుందని చెప్పినా.. నష్టం వచ్చినా పర్వాలేదు దేశానికి లాభం జరుగుతుందని ప్రధాని చెప్పారంటే ఆయనకు ప్రజలపై ఉన్న ప్రేమ తెలుస్తుంది. ప్రతి వస్తువుపైనా జీఎస్టీ తగ్గించడంతో ప్రజలు పండగ చేసుకుంటున్నారు. పేద ప్రజల చిరునవ్వే మన ప్రధానికి పండుగ. పేదరికం లేని దేశమే మన 'నమో' కల. జీఎస్టీ తగ్గించాలని ప్రధాని నిర్ణయం తీసుకున్న తర్వాత రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వచ్చి దాదాపు రూ.8 వేల కోట్లు నష్టపోతామని చంద్రబాబుకు చెప్పారు. ఆయన కూడా.. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు.. పేద ప్రజలకు రూ. వేల కోట్ల లాభం జరుగుతుంది కదా అని అన్నారు. మోదీ ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజల మంచి కోసమే, దానికి చంద్రబాబు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు. వీరిద్దరిదీ డబుల్ ఇంజన్ సర్కారు కాదు, డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు. ప్రధాని సాయంతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చెయ్యమని కంపెనీ వాళ్లను కోరినప్పుడు.. వాళ్లు మాకు 3 అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు. వెంటనే సీఎం ప్రధానిని కలిసి చెప్పగా.. ఆయన వెంటనే అంగీకరించారు. ఆయన సహకారం వల్లే భారత్‌లో అతి పెద్ద స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చింది. గూగుల్ ఏఐ హబ్, స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలు, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోంది.నరేంద్ర మోదీ అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం ప్రారంభించినా విజయమే. గుజరాత్‌ను పవర్ ఫుల్ స్టేట్‌గా మార్చారు. ఇప్పుడు దేశాన్ని సూపర్ పవర్‌గా మారుస్తున్నారు. గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు కేంద్ర ప్రభుత్వాలు అమెరికా వద్దకో, ఇతర దేశాల దగ్గరకో వెళ్లి సాయం కోరేవి. మోదీ రూటే సెపరేటు. పహల్గావ్ దాడికి ప్రతిగా ఆయన కొట్టిన దెబ్బకు పాకిస్థాన్‌కు దిమ్మ తిరిగిపోయింది. అమెరికా టారిఫ్‌లు పెంచితే పెద్ద పెద్ద దేశాలు వణికిపోయాయి.

# మల్లన్న సాక్షిగా నీచ రాజకీయాలు చేశారు

మీకు కనబడలేదా అని అన్నారు.ఉజ్జయిని, వారణాసి, గంగానది కారిడార్ల అభివృద్ధిపై చూపి ప్రేమ మల్లన్న కారిడార్ పై ఎందుకు లేదని ప్రశ్నించారు. శ్రీశైలం క్షేత్ర కారిడార్ నిర్మాణ పనులకు కేంద్రం నుండి అనుమతి ఇవ్వడానికి మనసు ఎందుకు రాలేదని అడిగారు. ఇది మీరు మల్లన్నకు చేస్తున్నా ద్రోహం కాదా అంటూ ప్రశ్నించారు. 11 ఏళ్ల క్రితం తిరుపతి వేదికగా చెప్పిన పిట్టకథే మళ్ళీ చెప్పారని, ఢిల్లీకి - రాష్ట్ర రాజధానికి లింక్ పెట్టారన్నారు. అరకొర అప్పులు ఇస్తే ఢిల్లీతో అమరావతి పోటీ పడుతుందా ? అని అడిగారు. అప్పులకు హామీలు ఇచ్చినంత మాత్రాన ప్రగతిలో పరుగులు పెడుతుందా ? అని ప్రశ్నించారు. రాజధానికి లక్ష కోట్ల అప్పులు తెస్తే రాష్ట్ర ముఖచిత్రం ఎలా మారుతుందని నిలదీశారు. ప్రగతి ద్వారాలు ఎలా తెరుచుకుంటాయని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూలు పర్యటనపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రధాని పర్యటన ఒక "తుస్సుమన్న దీపావళి టపాసు"లాంటిదని ఆమె ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి బీహార్ ఎన్నికల కోసం కాషాయ వేషం కట్టారని, శ్రీశైలం మల్లన్న సాక్షిగా నీచ రాజకీయాలకు తెరలేపారని ఎక్స్ వేదికగా ఆరోపించారు. రాష్ట్ర ప్రజలను మరోసారి ఘరానా మోసం చేశారంటూ మండిపడ్డారు.శ్రీశైలం క్షేత్ర అభివృద్ధి విషయంలో ప్రధాని మోదీకి చిత్తశుద్ధి లేదని షర్మిల విమర్శించారు. "మల్లన్న ఆలయ అభివృద్ధికి ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? రూ. 1,657 కోట్లతో పెండింగ్‌లో ఉన్న మాస్టర్ ప్లాన్ మీకు కనిపించలేదా?" అని ఆమె ప్రశ్నించారు. ఉజ్జయిని, వారణాసి కారిడార్ల అభివృద్ధిపై చూపుతున్న శ్రద్ధ శ్రీశైలం మల్లన్న కారిడార్‌పై ఎందుకు లేదని నిలదీశారు. శ్రీశైలం కారిడార్ నిర్మాణానికి కేంద్రం నుంచి అనుమతులు ఇవ్వడానికి ఎందుకు మనసు రావడం లేదని, ఇది మల్లన్నకు చేస్తున్న ద్రోహం కాదా? అని అన్నారు.రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంపై కూడా షర్మిల పలు ప్రశ్నలు లేవనెత్తారు. 11 ఏళ్ల క్రితం తిరుపతిలో చెప్పిన పాత పిట్టకథనే ప్రధాని మళ్లీ చెప్పారని విమర్శించారు. ఢిల్లీకి, రాష్ట్ర రాజధానికి లింక్ పెట్టారని, కానీ అరకొర అప్పులు ఇస్తే అమరావతి ఢిల్లీతో ఎలా పోటీ పడుతుందని ప్రశ్నించారు. కేవలం అప్పులకు హామీలు ఇచ్చినంత మాత్రాన రాష్ట్రం ప్రగతి పథంలో పరుగులు పెడుతుందా? అని నిలదీశారు. రాజధానికి లక్ష కోట్ల అప్పులు తెస్తే రాష్ట్ర ముఖచిత్రం ఎలా మారుతుందని, ప్రగతి ద్వారాలు ఎలా తెరుచుకుంటాయని ఆమె అన్నారు. బంద్ మద్దతు ఇవ్వాలని తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలను కల్వకుంట్ల కవిత కు బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు.ఈ నేపథ్యంలోనే కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. బీసీల రిజర్వేషన్ల పెంపుపై మాట్లాడేందుకు కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొనటం ఏంటని ప్రశ్నించారు.




# సీపీఆర్ పై అవగాహన పెంచుకోవాలి

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్: రంజిత్ చిత్తూరి**

గుండెపోటు నుంచి మనిషి ప్రాణాలను కాపాడే సిపిఆర్ విధానం పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్, ఎంజీ ఎం డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ సూచించారు. సిపిఆర్ విధానంపై శుక్రవారం రెడ్ క్రాస్ సొసైటీ, ఎంజీఎం హాస్పిటల్స్ సంయుక్తంగా పలు ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీహరి పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బియ్యపు



**శ్రీకాళహస్తి గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్: రంజిత్ చిత్తూరి**

శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని ఆంజనేయపురం గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాపనపల్లి గ్రామ యువకులు నవీన్, పవన్ కుటుంబాలను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. చేతికి అందించివచ్చిన కుమారులను కోల్పోవడం అత్యంత బాధాకరమని మధుసూదన్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. నవీన్, పవన్ కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఆర్ చెంచయ్య నాయుడు, చెలికం నాగరాజు రెడ్డి, సట్టు నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హ్యాకథాన్ లో డిగ్రీ విద్యార్థుల ప్రతిభ



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్: రంజిత్**

అమరావతి క్వాంటమ్ హ్యాకథాన్-2025 పోటీల్లో పట్టణానికి చెందిన ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ప్రథమ స్థానం సాధించి విజేతలుగా నిలిచారు. 160 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజయం సాధించిన విద్యార్థులను శుక్రవారం ప్రిన్సిపాల్ నాగరాజు నాయుడు అభినందించారు.

# ఆది దంపతులకు పట్టు వస్త్రాలు



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్: రంజిత్**

స్థానిక శ్రీకాళహస్తీశ్వర స్వామీ అమ్మవార్లకు దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని అపోలో గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ ప్రతాపరెడ్డి శుక్రవారం పట్టు వస్త్రాలు పంపిణీ చేశారు. ఆ వస్త్రాలను పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ ప్రమీలమ్మ ఏఈఓ మోహన్ కు అందజేశారు. దీపావళి పర్వదినం నాడు పట్టు వస్త్రాలను స్వామి అమ్మవార్లకు అలంకరించాల్సిందిగా కోరారు.

# ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**ఉలవపాడు, : గాయత్రి వార్తలు**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడికి నిరసనగా శుక్రవారం ఉలవపాడు మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది అనంతరం ఆర్ ఐ కి మెమొరండం సమర్పించారు ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై అక్టోబర్ 6న సుప్రీంకోర్టులోని దాడి చేయడానికి ప్రయత్నించిన మతోన్మాది రాకేష్ కిషోర్ ను కఠినంగా శిక్షించాలని మహాజన సోషలిస్ట్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆర్, ముత్తు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ ఉలవపాడు మండల ఇన్చార్జి చదలవాడ కిట్టు, మాదిగ, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆర్, మోహన్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై దాడి చేసిన రాకేష్ కిషోర్ బూటు విసిరి అనంతరం" సనాతన ధర్మం వర్ధిల్లాలి "అని నినాదం చేశాడంటే వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న అంటరానితనాన్ని, అంటరానితనాన్ని పెంచిపోస్తున్న మనుధర్మాన్ని పునరుద్ధరించాలని కోరాడని ఆర్ఎస్ఎస్, హిందూ మతోన్మాదుల ప్రభావంతోనే ఈ దాడి జరిగిందని అన్నారు, ఇదే సమయంలో హర్యానాలో డీజీపీ పూ రాన్ కుమార్ తాను పనిచేస్తున్న పోలీస్ డిపార్ట్మెంట్ లోని అగ్రకుల ఉన్మాద అధికారులు వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడు, తన ఆత్మ హత్యకు కారకులైన ఆరుగురు అధికారులను కూడా తాను రాసుకున్న సూసైడ్ నోట్లో




పేర్కొన్నాడు, కానీ ఇంతవరకు సూసైడ్ నోటు బయట పెట్టకపోగా తన ఆత్మహత్యకు కారకులైన వారిని ఇంతవరకు ప్రభుత్వం అరెస్టు చేయలేదని, అందువలన ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు దేశంలో అత్యున్నత స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తులపైనే దాడి జరుగుతుంటే సాధారణ దళితులకు,వెనుకబడిన కులాలకు ఎలాంటి రక్షణ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు, బిఆర్ గవాయిపై దాడి అంటేనే రాజ్యాంగం పై దాడి అని ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉలవపాడు మండల అధ్యక్షుడు ఆర్, ఐజాక్ మాదిగ, గోపాల్ మాదిగ,శ్రీను మాదిగ, చంటి మాదిగ, రవి మాదిగ, టోనీ మాదిగ, గోపాల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి రచ్చబండ కార్యక్రమం

**- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సమీకరణ**



**ఉలవపాడు : గాయత్రి వార్తలు**

రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జిన బుర్రా మధుసూదన్ యాదవ్ పర్యవేక్షణలో శుక్రవారం ఉలవపాడు మండలంలోని చాకిచెర్ల గ్రామ పంచాయతీ నందు, మండల పార్టీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల,ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, కోటి సంతకాల సమీకరణ, రచ్చబండ, మండల మరియు గ్రామ పార్టీకి సంబంధించిన వివిధ విభాగాల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు , రాష్ట్ర వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి వెలిచెర్ల ధనకోటి, రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ యువజన భాగం సెక్రెటరీ తోట మల్లికార్జున జిల్లా పంచాయతీ రాజ్ విభాగం నల్లపురెడ్డి మధుసూదన్ రెడ్డి జిల్లా బీసీ సెల్ సెక్రెటరీతోట రమేష్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వెలిచెర్ల చంద్రశేఖర్ యువజన విభాగం జిల్లా కార్యదర్శి కోటు కోటయ్య, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు నేతి నవీన్ యాదవ్ మండల సీనియర్ నాయకులు పార్టీవైస్ ప్రెసిడెంట్ చేజర్ల వెంకటరామిరెడ్డి లేలపల్లి చంద్రశేఖర్ మండలబీసీ సెల్ అధ్యక్షులు రామ్నాథ్ యూత్ అధ్యక్షులు వెంగళరావు ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ దస్తగిరి సాహెబ్, వాణిజ్యా విభాగ అధ్యక్షులు బాల బ్రహ్మయ్య (బాలాజీ) చాకిచెర్ల గ్రామంలోని పార్టీ నాయకులైన కుర్రు పోతురాజు తోట నారాయణ చొక్కా రాతి భాస్కర్ పున్నేపల్లి జేమ్స్ కొల్లి నరేష్ సుదర్శి శేషయ్య జూటూరి శ్రీరాములు దర్శి వెంకట రమణయ్య బెల్లం బాలకృష్ణ రెడ్డి వాయిల సుబ్రహ్మణ్యం కోడూరు తిరుపతి. మిరియం సురేంద్ర వాయిల ప్రసాద్ డొక్క రాజేష్ మరియు మండల సోషల్ మీడియా కన్వీనర్ ఆలూరు మదు కార్యకర్తలు అభిమానులు వైఎస్ఆర్ కుటుంబ సభ్యులందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయిన పాకల స్కూల్ విద్యార్థినులు.

**- అభినందించిన ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్.**

**సింగరాయకొండ : గాయత్రి వార్తలు**

రాష్ట్ర స్థాయి లో క్రీడాకారుల ప్రోత్సాహానికి ప్రకాశం జిల్లా తీర ప్రాంత సింగరాయకొండ మండలం పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( ప్లస్2) విద్యార్థినులు కబడి జట్టుకు ఎంపిక కావడం అభినందనీయం అని ప్రధానోపాధ్యాయుడు డి.వి.ఎస్.ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ప్రకాశం జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ 19 సంవత్సరాల లోపు బాల బాలికలకు కబాడి పోటీ ఎంపిక నిర్వహించారు. పాకల ఉన్నత పాఠశాల అంటే నే వాలీబాల్ క్రీడ గుర్తుకు వస్తుంది. అలాంటి పాఠశాల లో కొంత కాలంగా ఆ ప్రతిష్టాత్మకమైన క్రీడ స్థానం లో కబాడి క్రీడ పట్ల క్రీడాకారులు ఉత్సాహాన్ని చూపుతున్నారు.దానితో పెరిగిన ఆసక్తి కబాడి క్రీడా కారులు నైపుణ్యాన్ని మెరుగు పరుచుకొంటున్నారు. ఈ నేపద్యం లో 19 సంవత్సరాల లోపు బాల బాలికలకు పాఠశాల స్థాయి లో వ్యాయామ ఉపాధ్యాయుడు కోటేశ్వర రావు, వంశీ లు తర్ఫీదు ఇచ్చారు. దానితో జిల్లా స్థాయిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడాకారుల ఎంపికలో పాకల ప్లస్ టు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు స్వాతి, నందిని,సిపోర, త్రిగుణ లు విజయం సాధించారు. ఈ పాఠశాల నుండి



కబాడి రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక కావడం పాఠశాల తో పాటు గ్రామ పంచాయతీ కి ఆనందదాయకం అని వ్యాయామ ఉపాధ్యాయుడు కోటేశ్వర రావు ఆనందం వ్యక్తం చేశారు. సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ప్రకాశం జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ 19 సంవత్సరాల లోపు బాల బాలికల కబడ్డీ పోటీలలో పాకల నుండి రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు డి.వి.ఎస్. ప్రసాద్ మరియు పాఠశాల సిబ్బంది అభినందించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి

**టంగుటూరు : గాయత్రి వార్తలు**




రాష్ట్ర ప్రజలు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం, ఆలోచన అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం టంగుటూరు మండలం,తూర్పునాయుడుపాలెం లోని తన క్యాంపు కార్యాలయంలో 45 మంది లబ్ధిదారులకు రూ.30.14 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆశయం, ఆలోచన అని అన్నారు. అందులో భాగంగా పేద ప్రజలు అనారోగ్యం పాలై ఆసుపత్రి ఖర్చుల కోసం చాలా మంది ముఖ్యమంత్రి గారి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోవడం జరుగుచున్నదన్నారు. వారిలో కొండపి నియోజకవర్గ పరిధిలో 45 మందికి 30 లక్షల 14 వేల రూపాయలు మంజూరు కాగా, వారికి ఈ రోజు చెక్కులను ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు కొండపి నియోజకవర్గంలో 925 మంది లబ్దిదారులకు 7 కోట్ల 57 లక్షల 64 వేల రూపాయల మేర ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదన్నారు. ఈ రోజు కూటమి ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహిస్తూ పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకురావడం జరుగుచున్నదన్నారు. రాష్ట్రంలో అన్నీ రంగాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పౌరుని ఆరోగ్య పరిస్థితిని డిజిటలైజేషన్ చేసి సంజీవిని పథకం ద్వారా ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తూ 25 లక్షల రూపాయల వరకు ఇన్సురెన్స్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తున్నట్లు మంత్రి తెలిపారు. పబ్లిక్ ప్రవేట్ పార్టనర్ షిప్ తో వైద్య కళాశాలను త్వరగా పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నట్లు మంత్రి అన్నారు. ప్రతి పౌరునికి అవసరమైన వైద్య సేవలను అందించి వైద్య ఖర్చు తగ్గించేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు.

# విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



**కందుకూరు : గాయత్రి వార్తలు:**
సిపిఐ నాయకులు కే వీరారెడ్డి సతీమణి కీర్తిశేషులు అంజమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలకు ప్రోత్సాహక కార్యక్రమంను సిపిఐ నాయకులు కె.వీరారెడ్డి చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబులు పాల్గొని గత సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన షాజియాకు 5వేల రూపాయలు, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి 3000 రూపాయలతో పాటు పదవ తరగతి చదువుతున్న 170 మంది బాలికలకు ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. అనంతరం బాలిక ఉన్నత పాఠశాల సిబ్బంది శ్రీ గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు లను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ బాలికలకు చదివే భవిష్యత్తు అని, దాంతో ఆత్మగౌరవం లభిస్తుందని ప్రతి ఒక్క చిన్నారి చదువుపై దృష్టి పెట్టి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. చదువులో ఏదైనా తెలియని సమస్య మొదలైనప్పుడు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కరించుకొని చదువుకోవాలన్నారు. చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకున్నప్పుడే మీ తల్లిదండ్రులకు, చదువు నేర్పించిన గురువులకు మంచి గుర్తింపు వస్తుందని ఆయన అన్నారు. సిపిఐ ప్రకాశం జిల్లా కార్యవర్గ సభ్యులు కె. వీరారెడ్డి మాట్లాడుతూ తన సతీమణి కె అంజమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా బాలికలలో చదువుపై శ్రద్ధ పెరిగేందుకు వారిలో ఉత్తేజం పెంచేందుకు ఆమె శృతిలో విద్యా ప్రోత్సాహం కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి వర్ధంతికి కొనసాగిస్తానని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం 10 వ తరగతిలో ఉత్తీర్ణతలు పొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడుతూ సిపిఐ ప్రకాశం జిల్లా కార్యవర్గ సభ్యులు కె వీరారెడ్డి భార్య అంజమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె స్మృతిలో విద్యా ప్రోత్సాహ కార్యక్రమం చేపట్టటం మంచి పరిణామమని ఆయన అన్నారు. బాలికలకు మనోధైర్యం చదివేనని చదువుకున్న ప్రతి ఒక్క బాలిక సమాజంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటుందని ఆయన అన్నారు. బాలురుల కంటే బాలికలే చదువులో ముందంజలో ఉన్నారని అలాంటి బాలికలలో ఉత్తేజాన్ని పెంచేందుకు విద్యా ప్రోత్సహ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఎటువంటి సందర్భంలోనైనా చదువును వెనక్కి వేయొద్దని ఎన్ని సమస్యలు వచ్చినా చదువుతో ముందుకు సాగాలని ఆయన ఆకర్షించారు. కే వీరారెడ్డి కుమార్తె ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ సంధ్య మాట్లాడుతూ బాలికలు శ్రద్ధతో చదువుకుంటే ఉన్నత స్థానానికి వస్తారని అందుకు ఉదాహరణ నా తండ్రి నాకు చెప్పించిన చదువుదారే నేను నేడు ఈ స్థానంలో ఉన్నానని ఆమె తెలిపారు. బాలిక స్థాయి నుండి యుక్త వయసు వచ్చే నాటికి మానసిక ఒత్తిళ్లు అనేకం వస్తాయని వాటిని యుక్త వయసు దాటిన తర్వాత సమాజ పరిస్థితులు మరిన్ని పరీక్షలు పెడుతుందని వాటిని ఎదుర్కోవటానికి మనోధైర్యంతో చదువుకొని ముందుకు సాగటమే పరిష్కారమని ఆమె అన్నారు. మా తల్లి ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం చేపట్టడం జరుగుతుందని అది మేము బాలికలలో చదువుపై శ్రద్ధ పెరిగేందుకు మేము చేస్తున్న చిన్న ప్రయత్నమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి కుతంత్రాలను అడ్డుకోవాలి - వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల









**వెలిగండ్ల : గాయత్రి వార్తలు:**
రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసి పేదలకు వైద్యం,విద్య అందకుండా చేయాలన్న సీఎం చంద్రబాబు కుతంత్రాలను అడ్డుకోవాలని లికనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా లిపార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో భాగంగా లివెలిగండ్ల మండల కేంద్రం మరియు మోటుపల్లి గ్రామంలో జడ్పీటీసీ, జిల్లా ఉపాధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా వైయస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కేంద్రం సహకారంతో ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాల స్థాపనకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రజలకు విద్య, వైద్యం అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని చెప్పారు. సంపద సృష్టిస్తానంటూ అన్ని ప్రైవేటీకరించేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు రూ. 25 లక్షల విలువైన చికిత్సను కార్పొరేట్ ఆస్పత్రుల ద్వారా అందేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పథకాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారాని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ తో పాటు అనేక సంక్షేమ పథకాలను అటకెక్కించేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇసుక, మద్యం ఇలా అన్ని మార్గాల ద్వారా దోపిడీయే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోటి సంతకాల ప్రజా ఉద్యమం ద్వారా చంద్రబాబు చేపట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం కోటి సంతకాల సేకరణ నిర్వహించారు.. పార్టీ నాయకులు, కార్యకర్తల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటక తిరుపతిరెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, కటికల వెంకటరత్నం, ఎలికా నారాయణ, పల్నాటి భాస్కర్ రెడ్డి, గూడూరీ అనిల్ బాబు, కాకర్ల వెంకటేశ్వర్లు, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ సయ్యద్ హమీద్, గాలి తిరుపతిరెడ్డి, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, తాతపూడి నాని, అయినకోట రంగయ్య, గోన జేమ్స్, తమ్మనేని శివరామిరెడ్డి, ఆవుల తిరుపతిరెడ్డి, చిలకల నారాయణరెడ్డి, గంజి పరమేశ్వర్ రెడ్డి,బొబ్బ వెంకటరెడ్డి, ముత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కేలం శేఖర్ రెడ్డి, పాప బత్తునీ నాగేశ్వరరావు, నంబుల అడివయ్య, గిద్ద బ్రహ్మయ్య, డోకుపర్తి సిద్దు, రాయల బ్రహ్మం, సంగటి బాబు,కటుకూరి చిన పేరయ్య, షేక్ కమల్ వలి, సోము బాలచౌడా రెడ్డి, గాలి వెంకటేశ్వర్ రెడ్డి, సర్ను రమణయ్య, మల్లెబోయిన తిరుపతయ్య, ఎర్రజల విష్ణు, కొల్లెబోయిన గురువయ్య , నాగం గురవయ్య, గంజి రవీంద్రారెడ్డి, రాయలఅంజి, వేల్పుల హరినారాయణ, ఎగిటి ఐతం రాజు, దండు జయరామిరెడ్డి, శ్యామల ప్రసాద్ రెడ్డి, పేరంరెడ్డి జయరామిరెడ్డి, ముక్కు పెద్దిరెడ్డి, కుమ్మరికుంట నెహెమియా, కొనతం కేశవరెడ్డి, గురవయ్య, మితికల నారాయణ, వేల్పుల తిరుపతయ్య, కుమ్మరి కుంట రోశయ్య, శెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాల నందు అంతర్జాతీయ బాలికల దినోత్సవం

**వలేటివారిపాలెం :గాయత్రి వార్తలు:**
వలేటివారిపాలెం మండలంలోని కేజీబీవీ పాఠశాల నందు అంతర్జాతీయ బాలికా దినోత్సవం లలో భాగంగా శుక్రవారం సిడిపిఓ కే ఉషారాణి సూచనల మేరకు కేజీబీవీ ప్రిన్సిపాల్ వి అరుణ అధ్యక్షతన సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలకల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ విద్యతోనే బాలికలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. బాలికలకు విద్యా పోషణ చట్టపరమైన హక్కులు వైద్య సంరక్షణ బలవంతపు బాల్యవివాహాలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించామని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ వి అరుణ మాట్లాడుతూ స్త్రీ విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని బాలికల రక్షణను మన అందరి బాధ్యతగా భావించాలని సూచించారు. ఇంటికి వెలుగు ఆడపిల్లే నని బాల్యవివాహాలను బాల్యవివాహాలను పూర్తిగా అడ్డుకట్ట వేయడం అందరి బాధ్యత అని అన్నారు. బాలికలు ఉన్నతమైన విద్యను అభ్యసించి అన్ని రంగాలలో ఆ అభివృద్ధి చెందాలని సూచించారు. బాలికల చేత భేటీ బచావో బేటి పడావో ప్రతిజ్ఞను చేయించి ప్లకార్డ్స్ తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వివిధ రకాల ఆటలపోటీలు నిర్వహించి గెలుపొందిన బాలికలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, ప్రిన్సిపాల్ వి. అరుణకుమారి, ఉపాధ్యాయులు పి.సుజాత,జి. ఝాన్సీ రాణి ఎం. సునీత, అంగన్వాడి వర్కర్లు కృష్ణకుమారి,సుజాత బాలికలు తదితరులు పాల్గొన్నారు.




# కార్తీక మాసం ప్రతి ఆదివారం పాకల సముద్ర తీరానికి ప్రత్యేక బస్సులు

**కనిగిరి : గాయత్రి వార్తలు:**
కార్తీక మాసం సందర్భంగా ప్రకాశం జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ఆదేశాల మేరకు ప్రజల సౌకర్యార్థం కనిగిరి నుండి పాకల సముద్ర తీరానికి అక్టోబర్ 19,26 తేదీలలో నవంబర్ 2,9,16 తేదీలలో కనిగిరి నుండి పాకలకు ప్రత్యేక బస్సులు నడుపుతునట్లు కనిగిరి ఆర్.టి.సి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం తెలిపారు. బస్సులు ప్రతీ ఆదివారం ఉదయం 7:15, 8:15 గంటలకు మధ్యాహ్నం 12:15, 13:15 గంటలకు కనిగిరి బస్టాండ్ నుంచి బయలుదేరి కందుకూరు మీదగా పాకల చేరునని తెలిపారు. కనిగిరి నుండి పాకలకు చార్జి రూ 80 మాత్రమే అని తెలిపారు. ఈ బస్సులలో స్త్రీ శక్తి పథకం అమలులో ఉంటుందని మహిళలు సద్వినియోగం చేసుకోవచ్చునని ఆమె తెలిపారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని ఆర్ టి సి సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.



# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**కందుకూరు :గాయత్రి వార్తలు:**
పట్టణంలోని 6 వార్డులో ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి గారైన బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాలతో కందుకూరు పట్టణం లోని 6 వ వార్డు లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆ వార్డు లోని ప్రజలకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాలను గురించి వివరిస్తూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వారి నుంచి సంతకాలు సేకరించారు. అనంతరం 6 వార్డు అధ్యక్షులుగా షేక్ షాహుల్ నీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా సెక్రెటరీ తోకల కొండయ్య,రాష్ట్ర బూత్ కమిటీ సభ్యులు గణేశం గంగిరెడ్డి,జిల్లా ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, గేరా మనోహర్,జిల్లా మున్సిపల్ సెక్రెటరీ నగల్ల నారయ్య,నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు యరమాల నాగభూషణం,పట్టణ ఉపాధ్యక్షులు తల్లపనేని గోపి, యడ్ల మాధవరెడ్డి, షేక్ రహీం, గొర్రెపాటి శ్రీనివాసులు, కూరపాటి వెంకటరామిరెడ్డి, జిల్లెలముడి కోటేశ్వరరావు ,నియోజకవర్గం అంగన్వాడి విభాగము అధ్యక్షులు దేవరకొండ ఆదిలక్ష్మి,షేక్ బికారి, సుల్తాన్, నయుం భాష,మల్లిబోయిన శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**కనిగిరి :గాయత్రి వార్తలు:**
పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదురుగా విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు కనిగిరి మండల కమిటీ అధ్యక్షులు పి నరేంద్ర మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. 2022 పీఆర్సీ ఎరియర్స్ ఇవ్వాలన్నారు.
జీతాలు వ్యత్యాసం లేకుండా అందరికీ సమాన పనికి
సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు- బేసిక్ పే రూ 46వేలు ఇవ్వాలని ,కాంట్రాక్ట్ కార్మికులకు కోటి రూపాయల ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. అన్లిమిటెడ్ హెల్త్ కార్డు లివ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 10 లక్షలు ఇవ్వాలని కోరారు. బిల్లు కలెక్టర్లు, స్టోర్ హమాలీలు, మీటర్ రీడర్ల, ఎస్.పి.ఎం.లకు కనీస వేతనం ఇవ్వాలన్నారు. పీస్ రేట్ రద్దు రద్దు చేయాలన్నారు. కంప్యూటర్ ఆపరేటర్లకు, టెక్నికల్ అసిస్టెంట్లకు హైస్కిల్డ్ చేయాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, మార్క్, గురవయ్య, వేణుగోపాల్, హాజరత్, మాల్యాద్రి, శ్రీను, నాగేంద్ర, పిచ్చయ్య, రమణయ్య, చంటి, టోపీవలి తదితరులు పాల్గొన్నారారు




# నేడు స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

**కనిగిరి : గాయత్రి వార్తలు:**
ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉదయం 8.00 గంటలకు మునిసిపల్ కార్యాలయం నుండి బొడ్డు చావిడి, తీగల గొంది నుండి రైతు బజార్ వరకు సైకిల్స్ పై ర్యాలీ కార్యక్రమం జరుగును. అనంతరం రైతు బజారులో మొక్కలు నాటే కార్యక్రమం, ప్రతిజ్ఞ చేయబడును. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మునిసిపల్ వైస్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొనదురు.